18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 19 ఏప్రిల్ 2025 | పేజీలు 8

## కళ్యాణ కట్టలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారికి భక్తులు తలనీలాలు సమర్పించే కళ్యాణ కట్ట, నందకం మినీ కళ్యాణ కట్టల్లో శుక్రవారం సాయంత్రం టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైర్మన్ భక్తుల తలనీలాల సమర్పణను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలువురు భక్తులతో మాట్లాడుతూ టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. భక్తులు టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలు బాగున్నాయని చైర్మన్ వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఒక ప్రాంతంలోని కళ్యాణకట్టలో రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు రద్దీ తక్కువగా ఉండే కళ్యాణకట్టకు భక్తులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు చైర్మన్ సూచించారు. కళ్యాణకట్టను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా సేవాభావంతో విధులు నిర్వహించాలని ఉద్యోగులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శాంతా రామ్, నరేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ప్రక్షాళన దిశగా గ్రామ సచివాలయ వ్యవస్థ..?

### ఉద్యోగుల సర్దుబాటులో గ్రామ సచివాలయం




- ఇప్పటికే పూర్తి సమాచారం క్రోడీకరించిన యంత్రాంగం
- మరో వారం రోజుల్లో కొత్త విధానం అమలు?
- 2500 మంది జనాభాకు ఆరుగురు సిబ్బంది,
- 2,500 నుంచి 3,500లోపు జనాభాకు ఏడుగురు సిబ్బంది,
- 3.500 పైబడితే ఎనిమిది మంది సిబ్బంది

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ప్రజలకు మెరుగైన పౌరసేవలను అందించాలనే లక్ష్యంతో గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంది. జనాభా ప్రాతిపదికన సచివాలయాల్లోని సిబ్బందిని సర్దుబాటు చేసి ప్రజలకు నాణ్యమైన పౌరసేవలను అందించేందుకు సిద్ధమవుతు న్నది. ఇందులో భాగంగా మూడు కేటగిరిల్లో సచివాలయాల సిబ్బందిని సర్దుబాటు చేయనున్నారు. 2.500 మందిలోపు జనాభా ఉన్న సచివాలయంలో ఆరుగురు సిబ్బంది. 2.500 నుంచి 3,500 మంది సిబ్బంది ఉంటే ఏడుగురు, 3,500 పైబడి జనాభా ఉంటే 8మంది సిబ్బందిని ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం మరో వారం రోజుల్లో సచివాలయాలను ప్రక్షాళన చేసి, నూతన విధానంలో సేవలు అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశాలున్నాయని అధికారులంటున్నారు.

తిరుపతి జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్లుగాను 34 రెవెన్యూ మండలాలు ఉన్నాయి. ఇక గ్రామాల పాలన చేయడానికి గ్రామ సచివాలయాలు ఉన్నాయి. సచివాలయాల వ్యవస్థలో ప్రతి పోస్టు సమానంగా భర్తీ చేయాల్సి ఉండగా గత వైయస్సార్ ప్రభుత్వం అందుకు భిన్నంగా కొన్ని పోస్టులు మాత్రమే భర్తీ చేసింది. అనేక పోస్టులను అరకొరగా భర్తీ చేశారు. ఉదాహరణకు ఏఎన్ఎం, డిజిటల్ అసిస్టెంట్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ సర్వేయర్లు మహిళా పోలీస్ వంటి పోస్టులు సంపూర్ణంగా ఉండగా గ్రేడ్-2 వీఆర్ఓ, సెరీకల్చర్, ఫిషరీస్, అగ్రికల్చర్ అసిస్టెంట్ పోస్టులు అరకొరగా భర్తీ చేశారు. దీంతో పలు సచివాలయాల్లో సిబ్బంది కొరత సమస్యగా మారింది. ఇదిలా ఉండగా గతం నుంచి ఉన్న సీనియర్ పంచాయతీ కార్యదర్శులు పెన్షన్ల పంపిణీలో పాల్గొనకుండా సచివాలయ సిబ్బందిపైనే భారం మోపుతున్నారు. వాస్తవానికి పెన్షన్ల పంపిణీపై అనుభవం ఉన్న పాత పంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందని సిబ్బంది అంటున్నారు.

**సచివాలయాల ప్రక్షాళనతో బహుళ ప్రయోజనం...** గ్రామ సచివాలయాలను ప్రక్షాళన చేయడం

మిగతా 2లో

## పుంగనూరులో ట్రాఫిక్ కష్టాలు

- ఫుట్ పాత్‌ను ఆక్రమించిన వ్యాపారులు
- మిన్నకుండిన మున్సిపల్, పోలీసు శాఖలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్ర జఠిలంగా మారింది నిత్యం ప్రధాన వీధుల గుండా ద్విచక్ర వాహనాలలో ప్రయాణం చేయాలంటే ప్రజలు జడుసుకుంటున్నారు. పలమనేరు నుండి మదనపల్లికి వెళ్లాలంటే పుంగనూరులోని ప్రధాన రోడ్లుగుండా ప్రయాణం చేయాల్సి ఉంటుంది. బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు ప్రయాణించాల్సి ఉండడం తో నిత్యం రద్దీ ఏర్పడుతుంది. గత కొంతకాలం నుంచి ప్రజలు నడిచేందుకు వినియోగించే ఫుట్‌పాత్‌లను వ్యాపారులు ఆక్రమిం చుకొని నడిచేందుకు వీలు లేకుండా చేయడంతో ప్రజలు రోడ్లపైనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది ఒకవైపు నిత్యం రద్దీగా ఉండే రోడ్లలో వెళ్లాలంటే తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న పరిస్థితి నెలకొంది. పట్టణ జనాభాకు తోడు వాహనాల సంఖ్య కూడా పెరిగింది. ఈ కారణంగా పట్టణ ప్రధాన జంక్షన్‌లో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారింది. ఇక ఆదివారం వచ్చిందంటే మాంసం దుకాణాలు, కూరగాయల దుకాణాలు, సంతల రోజున మరింత ట్రాఫిక్ సమస్య తలెత్తి ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాదచారులు వాహన చోదకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కొందరు వాహనదారులు రోడ్డు పక్కనే ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయడం, ఆటో డ్రైవర్లు ఆటోలు రోడ్డుపై నిలిపివేయడం తోపుడు బండ్లు ప్రధాన కూడలిలో రోడ్డుపైనే



మిగతా 8లో

## బేకరీలలో కాలం చెల్లిన కూల్ డ్రింక్‌లు




- పట్టణంలో పలు దుకాణాల్లో కాలంచెల్లిన కూల్ డ్రింక్స్ విక్రయం
- పట్టించుకోని తనిఖీ అధికారులు
- ఆందోళనలో ప్రజలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఎండలు మండుతున్నాయి. వేడి ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాలవైపు మొగ్గు చూపుతున్నారు. కూల్‌డ్రింకులకు గి రాకీ పెరిగింది. మండుటెండలో చల్లని కూల్ డ్రింక్ సేద తీరేందుకు ఎక్కువమంది ఇష్టపడతారు. దీనిని ఆసరాగా చేసుకొని కొందరు బేకరి వ్యాపారులు కాలంచెల్లిన కూల్‌డ్రింక్‌లను అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రజల ప్రాణాలతో వారు చెలగాటమాడుతున్నారు. కొనుగోలు చేసిన బాటిళ్లపై చూస్తే ఎక్స్‌పైరీ డేట్ (కాలంచెల్లిన) ఉన్నది. తేదీని చూడకుండా ఆ డ్రింక్‌కొని తాగితే అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలు కాకపతప్పదు. శుక్రవారం కుప్పం పట్టణంలో ఒక్క ప్రముఖ బేకరీలో 7అప్ కంపెనీకి చెందిన 2 కూల్‌డ్రింక్ టిన్‌ను కొన్న పిల్లలు డేట్‌ను పరిశీలించగా అది కాలం చెల్లినదిగా గర్తించారు. దీంతో పిల్లల తల్లిదండ్రులు వెళ్లి బేకరి దారుడిని ప్రశ్నించగా డీలర్ తెచ్చిఇచ్చిన సరుకును అమ్మడమే తప్ప మాకు ఎలాంటి సంబంధం

మిగతా 8లో

## అగ్ని ప్రమాదాలపై అవగాహన

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** అగ్నిమాపక వారోత్సవాలలో బాగంగా 5వ రోజు తిరుమల మిల్క్ ప్రోడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ నందు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. శుక్రవారం మద్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసి గ్యాస్ లీకై అగ్ని ప్రమాదము సంబవించినప్పుడు దానిని ఎలా ఆర్పాలో ప్రయోగత్మాకంగా చూపించుట జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి, సిబ్బంది, తిరుమల మిల్క్ ప్రాడెక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



## మాదిగల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** మాదిగల అవిశ్రాంత పోరాట ఫలితమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణని ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాల మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రభుత్వం వర్గీకరణపై జీవోను విడుదల చేయడం జాతి పోరాట ఫలితంగా అభివర్ణించారు. టవర్ క్లాక్ సెంటర్లో ముందుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. అనంతరం భారీ ర్యాలీగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించి వర్గీకరణ విజయ సారథి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాలాభిషేకం నిర్వహించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం ఎన్నో పోరాటాలు, త్యాగాలు, నిర్బంధాలు, కష్టాలను ఓర్చుకుని ఎదురుచూస్తున్నటువంటి మాదిగల చిరకాల కోరిక తీర్చడంలో మందకృష్ణ మాదిగ పడిన తపన ఆరాటం పోరాటం ఫలించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్య మందా పెంచలయ్య తోల నారాయణ కత్తి వెంకటేశ్వర్లు గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గొల్లపల్లి సిసింద్రీ జిల్లా కార్యదర్శి పల్లిపట్టి మస్తానయ్య చిలుకూరు మండల ఇంచార్జ్ మంద మల్లికార్జున గోవింద శ్రీనివాసులు కొంచెం మల్లికార్జున విజయలక్ష్మి గురవయ్య ఏడుకొండలు నవీన్ ఎమ్మార్పీఎస్ మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



## పుట్టింటికి వెళ్ళిన భార్య రాలేదని మనస్తాపం చెంది భర్త ఆత్మహత్య

**వాకాడు, మేజర్ న్యూస్:** మండలంలోని వెంకటరెడ్డి పాలెం గ్రామానికి చెందిన చెరుకూరు వెంకటయ్య (అలియాస్) రామారావు (35) భార్య పిల్లలతో పాటు పుట్టింటికి రెండు నెలల క్రితం వెళ్లి ఎంత పిలిచిన భర్త వద్దకి రానందున అందుకు మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 17వ తేది రాత్రి సుమారు 9 గంటల సమయంలో గ్రామంలో విషపు గుళికలు తిని, చికిత్స పొందుతూ నెల్లూరు పెద్ద ఆసుపత్రిలో మృతి చెందాడు. అతని అక్క వెంకటమ్మ ఇచ్చిన రిపోర్టు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాకాడు ఎస్సై నాగబాబు తెలిపారు.



## 13, 14 వార్డుల అధ్యక్షులుగా లోకేష్, మురళి

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణ పరిధిలోని 13వ వార్డు టిడిపి అధ్యక్షులుగా లోకేష్ ను, 14వ వార్డు అధ్యక్షులుగా మురళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మున్సిపల్ టిడిపి నాయకులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు కుప్పం పట్టణ పరిధిలో సంస్థాగత ఎన్నికలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని 13, 14 వార్డుల సంస్థాగత ఎన్నికలు జరిగినట్టు తెలిపారు. ఇందులో 13 వ వార్డుకు లోకేష్ రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నుకోబడడం జరిగిందన్నారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం సూచనలను ఆచరిస్తూ, స్థానికంగా పార్టీ బలోపేతానికి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, పట్టణ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, నాయకులు కాణిపాకం వెంకటేష్, అన్సర్ భాష, సత్యేంద్ర శేఖర్, కిరణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**రేణిగుంట మేజర్‌న్యూస్:** క్రైస్తవులు అత్యంత పర్వదినం గా చేసుకునే పండగలలో గుడ్ ఫ్రైడే ప్రధానమైనది. ఏసుప్రభువు స్మరించుకుంటూ రేణిగుంట జ్యోతి నగర్‌లోని జెరుసేలం చర్చి నందు ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతోనిర్వహించారు. క్రైస్తవులు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రేణిగుంట పట్టణ రహదారుల్లో క్రైస్తవులు క్రీస్తు వ్యాఖ్యలను వినిపిస్తూ ప్రార్థన చేస్తూ ఊరేగింపు జరిపారు. ఈ సందర్భంగా పాస్టర్ దేవిడ్ మాట్లాడుతూ లోక రక్షకుడైన ఏసుక్రీస్తు సమస్త మానవాళి కోసం ప్రాణ త్యాగం చేశారని, క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు ప్రతి ఒక్కరూ సత్యమార్గాన్ని అలవర్చుకోవాలని తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ దేవిడ్, వెంకట ముని, ఏసు పాదం, క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.




# ప్రక్షాళన దిశగా గ్రామ సచివాలయ వ్యవస్థ..?

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా బహుళ ప్రయోజనాలు కలుగుతాయని అధికారులు, సిబ్బంది అంటున్నారు. ప్రస్తుతం ఒక ప్రాతిపదిక లేకపోవడంతో ఉన్నచోట అధికంగా, లేనిచోట సిబ్బంది కొరత కారణంగా కొంత మంది సిబ్బందిపై పని భారం పడుతుండగా, మరి కొందరికి పని లేని పరి స్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో సిబ్బంది మధ్య సఖ్యత లోపించడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందని దుస్థితి నెలకొంది. ఇటు వంటి పరిస్థితుల్లో సిబ్బందికి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో జనాభా ప్రాతిపదికన సిబ్బందిని కేటాయించడం ద్వారా సిబ్బందికి పనిభారం తగ్గడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయనే ఆలోచనతో ప్రక్షాళ నకు సర్కారు చర్యలు చేపడుతున్నది. జిల్లాలోని మొత్తం గ్రామ సచివాల యాలను మూడు కేటగిరిలో విభజించి సిబ్బందిని కేటాయించను న్నారు. దీంతో అధిక సంఖ్యలో సచివాలయాల్లో ఆరుగురు సిబ్బందిని పక్కాగా నియమించే అవకాశాలున్నాయి. దీంతో ఇన్నాళ్లు పనిభారంతో సతమతమవుతున్న సిబ్బందికి ఊరట కలగడంతోపాటు ప్రజలకు సకాలంలో పౌర సేవలు అందే పరిస్థితులు ఏర్పడతాయి. దీంతో సచివాలయల ప్రక్షాళన ప్రక్రియ తమకు, ప్రజలకు సైతం ఎంతో ప్రయోజనమని గ్రామ సచివాలయాల సిబ్బంది అభిప్రాయ పడుతున్నారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** జగతికి శాంతి సందేశానిస్తూ క్రీస్తు శిలువనెక్కిన రోజైన గుడ్‌ఫ్రైడే సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని మేనకూరు వద్ద ఉన్న బైబిల్ మిషన్ చర్చిలో భక్తిశ్రద్ధలతో గుడ్ 'ఫ్రైడేఘనంగా నిర్వహించారు. పాస్టర్ దార సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం 11.30గంటలకు శిలువ ఊరేగించిన అనంతరం మధ్యాహ్నం 2గంటల వరకు ప్రార్థనలు జరిగాయి. ప్రత్యేక ప్రార్థనల మధ్య భక్తులు గురువుల ఆశీర్వాదాలు పొందారు. చర్చిల్లో పాస్టర్ దార సాల్మన్ రాజ్ భక్తులకు దైవసందేశం చేశారు. అనంతరం ఏసయ్య భక్తి గీతాలు ఆలపించారు. చర్చిల్లో బైబిల్ మిషన్ చర్చ లో జనాలు భారీగా తరలిరావడంతో చర్చి ప్రాంతం కిటకిటలాడింది. ఈ



భక్తుల సౌకర్యార్థం చర్చి ప్రాంగణంలో టెంట్లు, శామియానాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అలెగ్జాండర్, మాదిరమ్మ, అక్షయ్, భాగ్యరాజ్, అన్నపూర్ణమ్మ, జనిత్ మహారాజ్, ధనుష్ ,ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

## ఒక గంజాయి స్మగ్లర్, నలుగురు గంజాయి విక్రేతలు అరెస్ట్

**12 కిలోల గంజాయి, రెండు టూ వీలర్స్ 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న ఎస్వీ యూనివర్సిటీ పోలీసులు.**

**ఎస్వీ యూనివర్సిటీ సీఐ రామయ్య**

**తిరుపతి బ్యూరో ,మేజర్‌న్యూస్:** తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన గాంజా కేసు వివరాలను శుక్రవారం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఎస్ వి యూనివర్సిటీ సిఐ రామయ్య కేసు వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు తిరుపతి శాంతి భద్రతల అదనపు ఎస్పి రవి మనోహరచారికి రాబడిన ముందస్తు సమాచారంతో తిరుపతి టౌన్ డిఎస్పి భక్తవత్సలం పర్యవేక్షణలో ఎస్వీ యూనివర్సిటీ సీఐ రామయ్య ఎస్సై కృష్ణయ్య వారి ఆధ్వర్యంలో గోప్యమైన సమాచారం ఆధారంగా శుక్రవారం 9 గంటల ప్రాంతంలో తిరుపతి సీతమ్మ నగర్ 80 ఫీట్ రోడ్డు నందు పోలీసుల తనిఖీలను చూసి పారిపోవడానికి ప్రయత్నించినప్పటికీ ఎస్వీ యూనివర్సిటీ పోలీసుల సత్వర చర్యతో ఐదు మంది నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. శుక్రవారం ఉదయం 9 గంటలకు తిరుపతి పట్టణం, సీతమ్మ నగర్, 80 ఫీట్ రోడ్డు, రేకుల షెడ్డు పక్కన ఖాళీ స్థలంలో ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 12 కిలోల గంజాయి రెండు మోటార్ సైకిళ్ళు 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం. చీరల కార్తీక్, పులికల్లు గ్రామం, పెద్దతిప్ప



సముద్రం మండలం, అన్నమయ్య జిల్లా. ఎద్దుల హరి, పెద్దపల్లి గ్రామం, మొలకలచెరువు మండలం, అన్నమయ్య జిల్లా. రాజోళ్ళ హరినాథ్ ఏ హరీష్, మత్తివారిపల్లి గ్రామం, కురబలకోట మండలం, అన్నమయ్య జిల్లా. ఇతను ఒక గంజాయి కేసులో ముద్దాయి. వనం జీవన్ కుమార్, ఎస్బిఐ కాలనీ, పులివెందుల టౌన్, కడప జిల్లా. ఇతను ఒక హత్యాయత్నం కేసులో ముద్దాయి. చిన్న రెడ్డి వారి దిలీప్ రెడ్డి, వరికశువు పల్లి గ్రామం పెద్దతిప్ప సముద్రం మండలం అన్నమయ్య జిల్లా. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కృష్ణయ్య, భువనేశ్వరి, ఐడి పార్టీ ఏఎస్ఐ దామోదర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో భోదన

**కోట, మేజర్‌న్యూస్:** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన జరుగుతుందని నార్త్ గిరిజన కాలనీ ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ పేర్కొన్నారు. కోట పంచాయతీలో నార్త్ గిరిజనకాలనీలోని ఎంపీపీ స్కూల్ అనుబంధంగా ఉన్న ప్రీ ప్రైమరీస్కూల్ విద్యార్థులను ఒకటవ తరగతిలో అడ్మిషన్ చేయించారు. ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, మరియు మండల విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం నార్త్ గిరిజన కాలనీలోని అంగన్వాడి కేంద్రాన్ని(ప్రీ ప్రైమరీ స్కూల్‌ను) సందర్శించారు. ప్రీప్రైమరీ స్కూల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో విద్య అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను,పథకాలను వివరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తుందని, విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో అత్యుత్తమ బోధనను అందిస్తుందని తల్లిదండ్రులకు వివరించడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన తల్లిదండ్రులు తమ పిల్లలను నార్త్ గిరిజన కాలనీలోని ఎంపీపీ స్కూల్లో ఫస్ట్ క్లాస్ చేర్పించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారన్నారు. ఈ సందర్భంగా 6 మంది పిల్లలను 2025-26 విద్యాసంవత్సరంలో ఒకటవ తరగతిలో చేర్చుకోవడానికి అడ్మిషన్ చేపట్టడం జరిగిందన్నారు. పిల్లల తల్లిదండ్రులకు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీకి, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తన పాఠశాలలో అందరి సహకారంతో అత్యుత్తమ విద్యా బోధన అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, అంగన్వాడీ సిబ్బంది, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ, నాటి గిరిజన కాలనీ గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మురళి కృష్ణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ నన్ను ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. మహాసభ అభివృద్ధికి, అమరావతిలో భవనం నిర్మించడానికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆర్యవైశ్యులకు అవసరమైన సహాయం చేస్తాను. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గతంలో పనిచేశాను. దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులు సలహా మండలి సభ్యుడుగా కూడా రెండేళ్లపాటు కృషి చేయడం జరిగింది. ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర మాజీ మంత్రి టీజీ వెంకటేష్ ఆశీస్సులతో రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యాను అని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.



## బీఎస్పీ మండల అధ్యక్షుడిగా పి.చిన్న

**నాగలాపురం, మేజర్‌న్యూస్:** మండలం బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడుగా పి.చిన్నను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు బందెల.గౌతమ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. మండల అధ్యక్షుడు పి.చిన్న మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా నాయకులకు, సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి జై బీమ్ ధన, మండల నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి, అందరిని కలుపుకొని పోతానని, ప్రజల సమస్యలపై, పోరాటం చేస్తానన్నారు.



## టాటూ, హెయిర్ కటింగ్ అనిక్ సెలూన్ ప్రారంభం

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా, మిద్దెపైన శుక్రవారం టాటూ అనిక్యూ హెయిర్ కటింగ్ సెలూన్ స్టూడియో షాప్‌ను కుమ్మరపల్లి గ్రామానికి చెందిన ప్రదీప్ రెడ్డి ప్రారంభిం చారు. అతి తక్కువ ధరలతో నాణ్యమైన ఆధునీకరణ పద్ధతులతో జెంట్స్, లేడీస్‌కు సంబంధించిన కటింగ్, షేవింగ్, ఫేస్వాష్, హెయిర్ డ్రై, ఐబ్రోస్ మొదలగునవి చేయనున్నట్లు షాప్ యజమాని ప్రదీప్ రెడ్డి తెలిపారు.లేడీస్ కు ప్రత్యేకంగా హెయిర్ కటింగ్, బ్యూటీ పార్లర్ చేయువారిని నియమించినట్లు ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఈ సదా అవకాశాన్ని మండలంలోని ప్రజలు వినియోగించుకోవాలని టాటూ అనిక్ స్టూడియో యజమాని ప్రదీప్ రెడ్డి తెలిపారు. బెంగళూరు చెన్నై లాంటి సిటీ హెయిర్ కటింగ్ అనుభవజ్ఞులచే టెక్నాలజీతో నియమించినట్లు ప్రదీప్ రెడ్డి తెలిపారు.



## పుష్కర్ణి వద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేసిన నగిరి డీఎస్పీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** వేసవి కారణంగా కార్వేటి నగరం మండలంలో ఉన్నటువంటి స్కంద పుష్కరిణి లోతైనదిగా ఉండడం వలన ఎవరూ కూడా సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా ఉండాలని నగరి డిఎస్పి మహమ్మద్ అజీజ్, కార్వేటి నగరం సిఐ హనుమంతప్ప కార్వేటి నగరం ఎస్సై రాజకుమార్ పోలీసు వారి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగినది. అదేవిధంగా పోలీసు వారు హెచ్చరిక బోర్డులు పెట్టినచోట ఎవరైనా సరదా కోసం ఈతకు వెళ్లిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది.



## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని జామియా మసీదు ప్రాంగణంలో మౌలాన అబుబకర్ ముస్లింలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు బిల్లు వల్ల ముస్లింలు ఎంతగానో ఇబ్బం దులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నట్లు మేధావులు సైతం చెబుతున్నారని బిల్లును వెంటనే వెనక్కు తీసుకోవాలని దేశ వ్యాప్తంగా ముస్లింలంతా కోరుకుంటున్నారని తెలిపారు.

ఈ క్రమంలోనే వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ఈ నెల 24వ తేదీన నాయుడుపేటలోని జామీయా మసీదు సమీపంలో షాది మంజిల్ వద్ద నుంచి ఉదయం 8.30గంటల ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా ముస్లీం సోదరులంతా శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో ముస్లీం సోదరులతో పాటు ఇతర మైనార్టీల నాయకులు సంఘీభావం తెలిపి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో హాజీ నిజాముద్దీన్, సుబహాని, మస్తాన్, మౌజన్ ఇబ్రహీం ఉన్నారు.



## కడివేడు రీ-సర్వేలో పేదలకు న్యాయం చేయండి

**మాజీ ఎంపీ వెలగపల్లి వరప్రసాద్‌రావు**

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం కడివేడు రెవెన్యూలో జరుగుతున్న రీ-సర్వేలో పేదలకు న్యాయం చేయాలని మాజి ఎంపి వెలగపల్లి వరప్రసాద్‌రావు సబ్‌కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఉదయం సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాను కలసిన వెలగపల్లి కడివేడు రెవెన్యూలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూముల వ్యవహారంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. పట్టాలు చేతిలో ఉన్నా ఆ భూముల్లో తమ భూమి ఎక్కడో చూపాలని సంవత్సరాల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు తెలిపారు. భూస్వాములు, ఇతర ప్రాంతాల వాళ్లు ఆ భూముల్లో ఆక్రమణలకు పాల్పడి ఉన్నారని వాటిని రెగ్యులరైజ్ చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నటారని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట చిల్లకూరు జెడ్పీటిసి మన్నెం శ్రీనివాసులు, ఓడూరు మాజి ఎంపిటిసి బూతు సుబ్రహ్మణ్యం, చిల్లకూరు మండల బిజెపి అధ్యక్షులు ప్రవీణ్‌రెడ్డి పెద్ద సంఖ్యలో పెద్దలు పాల్గొన్నారు.



## ఘనంగా గుడ్‌ఫ్రైడే ఉపవాస ప్రార్థనలు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న లూథరన్ చర్చిలలో శుక్రవారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏసుక్రీస్తు జననం ఎంత గొప్పదో ఆయన మరణం కూడా మనకు ఎంతో విశిష్టమైనదని ఆయన సిలువలో కార్చిన రక్తమే క్రైస్తవులను పరిశుద్ధులను చేసిందని మిఖాయల్ లూథరన్ చర్చ్ బిష ఫ్ చంద్రశేఖర్ వెల్లడించారు. సూళ్లూరుపేట పట్టణంలోని మిఖాయల్ లూథరన్ చర్చ్ లో గుడ్ ఫ్రైడే ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు మరణం రోజును గుడ్ ఫ్రైడే గా జరుపుకోవడం ప్రతి క్రైస్తవుని విధి అని బిష ఫ్ చంద్రశేఖర్ తెలిపారు. చర్చ్‌లో ఆయన ఉపవాస ప్రార్థనల యొక్క విశిష్టతను తెలియజేశారు. పాప క్షమాపణ పాప గుణం క్రైస్తవుల యొక్క ఆయుధమని అదే ఏసుక్రీస్తు మరణం ద్వారా మనకు తెలిపిన సారాంశమని ఆయన పేర్కొన్నారు. ఏసుక్రీస్తు సిలువపై చెప్పిన ఏడు మాటలు గురించి చెబుతూ ఆయన మరణము పునరుద్దానమును కలిగిన దేవుడని ఆయన చెప్పారు. చర్చ్‌కి భక్తులు విశేషంగా వచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బిషప్ చంద్రశేఖర్ బైబిల్‌లోని కొన్ని అధ్యాయాలలోని సారాంశమును భక్తులకు విశదపరిచారు.





## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం వీఐపీ విరామ న వ ం య ం ం లో తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు ఎన్టీఆర్ రామారావు చివరి కుమారుడు జయశంకర్ కృష్ణ, పార్లమెంటరీ ఇండస్ట్రీ కమిటీ మెంబర్‌లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.





## ఎమ్మెల్యేకి అనిల్‌రెడ్డి పరామర్శ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గం శాసన సభ్యులు డా.ఎన్.విజయశ్రీ ఇటీవల శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామానికి చెందిన మాజీ మంత్రి బొజ్జల గోపాలక్రిష్ణారెడ్డి జయంతి కార్యక్రమంలో సాల్గొనేందుకు వెళ్లి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి నివాసంలో మెట్లు దిగుతున్న సమయంలో కాలుజారీ పడిపోయారు. ఈ ఘటనలో ఆమెకి కంటి పైభాగంలో గాయమైంది. విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట మండల అధ్యక్షులు అల్లూరు అనిల్‌రెడ్డి, తెలుగు దేశం పార్టీ నాయుకుడు అందరివాడు దేవా రెడ్డి, సుదాకర్ రెడ్డి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెట్టి వేణుయాదవ్, అలవల సురేష్, రామకృష్ణారెడ్డి, బద్దెపూడి మోహన్‌రెడ్డి, అయితా శ్రీధర్, శ్రీరామమూర్తి, యుగంధర్, ప్రతాప్‌రెడ్డి, పిట్ల సుదీర్, నాయకులు శుక్రవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ నేను నియోజకవర్గ ఎమ్మెల్యేగా అందరికి అందుబాటులో ఉంటూ పార్టీలకతీతంగా అభివృద్ధికి సహకరిస్తూ ప్రజలకు కావలసిన అవసరాలను తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యమన్నారు.



# 16వ ఆర్థిక సంఘం చైర్మన్, సభ్యులకు సాదర వీడ్కోలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన అనంతరం శుక్రవారం ఉదయం ఢిల్లీ కి తిరుగు పయనమైన 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డా. అరవింద్ పనగారియా, సభ్యులు అన్నే జార్జ్ మ్యాథ్యూ, డా. మనోజ్ పాండా, రిత్విక్ పాండే, కేకే మిశ్రా, అమృత, ఆదిత్య పంత్ తదితర సభ్యులతో కూడిన బృందానికి రేణిగుంట విమానాశ్రయం నందు సాదర వీడ్కోలు లభించింది. ఆం.ప్ర రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ పీయూష్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. మౌర్య, ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి సంబంధిత లైజన్ అధికారులు తదితరులు 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియ సభ్యులకు సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ అరవింద్ పనగారియా సభ్యులకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ పీయూష్ కుమార్, జిల్లా కలెక్టర్ లతో కలిసి ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ నందు తయారు చేయబడిన పెద్ద కలంకారి క్యాన్వాస్ ను అందించారు. అలాగే జిల్లాలోని శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ వాటి ప్రాశస్త్యాన్ని జిల్లా కలెక్టర్ కమిషన్‌కు వివరించారు.







# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శుక్రవారం ఉదయం తన కార్యాలయంలో లబ్ధిదారులకు అందించారు. తొమ్మిదవ డివిజన్ కు చెందిన సంజయ్ గాంధీ కాలనీ కి చెందిన జె. మునీంద్రా కు ఆస్పత్రి ఖర్చుల కింద నలభై ఎనిమిది వేల మూడు వందలా ముప్పయ్ మూడు రూపాయలను ఆయన అందించారు. అలాగే జీవకోనలోని రాజీవ్ నగర్ కు చెందిన ఎం. ఆదెమ్మకు రెండు లక్షల 21వేల 260 రూపాయలు ఎమ్మెల్యే అందించారు. అనారోగ్యంతో చికిత్స పొందిన పేదలకు సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లు సిఎంఆర్ ఎఫ్ కింద ఆర్థిక సాయం అందించి ఆదుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, జీవకోన సుధాకర్, శిరీషా, బాబ్జీ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# వెలవెల బోయిన పశువుల సంత

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని కేటల్ ఫారం వద్ద పశువుల సంతను గతంలో మార్కెట్ కమిటీ వారు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుత ఎండ తీవ్రత అధికంగా ఉండడం వలన పశువుల సంత వెలవెలబోయినది. ఈ నేపథ్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వారు అక్కడ పశువులకు తాగడానికి నీరు పుష్కలంగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా వచ్చే వ్యాపారస్తులకు, రైతులకు మార్కెట్ కమిటీ సిబ్బంది వాటర్ ప్యాకెట్లను అందించడం జరిగింది. మార్కెట్ కమిటీ సిబ్బంది కొనుగోలు చేసిన పశువులకు నగదు రసీదులను జారీ చేస్తున్నారు. ఈ పశువుల సంతలో పశువుల కన్నా మనుషులే అధికంగా ఉన్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడం వలన రైతులు వారు తీసుకొచ్చే పశువులను అమ్మడానికి బయట ప్రాంత వ్యాపారస్తులు రావడం లేదు. ఆ పశువులను సదరు రైతులు తీసుకొచ్చిన వాహనంలోనే తరలించుకు పోతున్నారు. కొద్దిమంది వ్యాపారస్తులు మాత్రం మార్కెట్ కమిటీకి కట్టవలసిన రుసుము చెల్లించి నగదు రసీదులను తీసుకువెళుతున్నారు. తమిళనాడు, కర్ణాటక నుండి ఆవులను తీసుకువచ్చే వారు సలీసుగా అమ్ముకుని పోతున్నారు. ఎండలు ఎక్కువగా ఉండటం వలన పశువులకు వేసే మేత కూడా ధర అధికంగా పలుకుతున్నది. దీనిపై ఏఎంసి సెక్రటరీ వి.సంజీవ్ కుమార్ ను వివరణ కోరగా.... సాధారణంగా మార్చి, ఏప్రిల్, మే ఈ మూడు నెలలు పశువులకు మేత కొద్దిగా కష్టంగానే ఉంటుందని ఇక్కడకు వచ్చే రైతులు చెబుతుంటారు. వర్షాలు పడితే పశువులకు గిరాకీ ఉంటుందన్నారు. కానీ ఇతర ప్రాంతాల నుండి తీసుకుని వస్తున్న పశువులు సౌకర్యార్థం కోసం నీటి తొట్టెలను మరియు రైతులకు, వ్యాపారస్థులకు మరియు వాహనదారులకు తాగునీరు స్వకర్యం కల్పిస్తున్నారు. సంతకు వచ్చేవారు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.




# ఘనంగా రాళ్ల గంగమాంబ బ్రహ్మోత్సవాలు

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీ ప్రసన్న రాళ్ల గంగమాంబ జాతర కనుల పండుగగా నిర్వహిస్తూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గుడిపల్లి మండలానికి చెందిన మహాదేవ నాయుడు, బాబు, శినప్ప, సోము వారి కుటుంబాలు శుక్రవారం నాడు 3000 మందికి పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని వారి ద్వారా ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా తమ వంతుగా అమ్మవారికి సేవ చేయాలని ఉద్దేశంతో ఆమె చల్లని ఆశీస్సులు తమ కుటుంబాలపై అదేవిధంగా ప్రజలపై ఉండాలని చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు తమ వంతుగా సహాయాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళి, వెంకటేష్, బాలచంద్రా, హేమంత్, రవి, ప్రవీణ్, పలువురు పాల్గొన్నారు.



# అభివృద్ధివైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరుగులు

## - సిమెంటు రోడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**సత్యవేడు, మేజర్ న్యూస్:** విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గుర్తు చేశారు. శుక్రవారం మండల పరిధిలోని చమర్థకం డ్రిగ, మోటుపాల్యం ఎస్టి కాలనీలో పలు సిమెంటు రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యఅతిథులుగా టిడిపి మాజీ అధ్యక్షుడు పరమ శివం, పిచ్చాటూరు ఇలంగోవన్,బద్దురాజు, మండల పరిషత్ ఏఈ ఇబ్రహీం ఖాన్, పంచాయతీరాజ్ విస్తరణాధికారి తరుణాక్ష రెడ్డి, హౌసింగ్ ఇంచార్జ్ ఏఈ భాను ప్రకాష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇదేగాక పాడి రైతులను ప్రోత్సహించాలని



ఉద్దేశంతో పాడి రైతులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో పశువుల షెడ్లను ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శశిమోహన్ నాయుడు,మురళి( చికెన్ చిన్న) ,ధన శేఖర్, తులసిరామ్, గుర్రప్ప, స్థానిక నాయకులు పిఎస్ఆర్ సుబ్రహ్మణ్యంరాజు, చంద్రమౌళి, ఉమా శంకర్రాజు, హరినాథ శెట్టి, నిరంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

## - ఈ.ఈ. వి.చంద్ర శేఖర్ రావ్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి పరిధిలో గల నార్త్ సెక్షన్ ,ఈస్ట్ సెక్షన్, వెస్ట్ సెక్షన్ , సౌత్ సెక్షనలలో గల 33/11కె.వి సబ్ స్టేషన్‌లో మరమ్మతులు కారంగా మాధవ నగర్ సెక్షన్లో 132 కె.వి అలిపిరి సబ్ స్టేషన్ల నందు ప్రమాదవసత్తు 19వ తేది శనివారం నాడు ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటవరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఏర్పడుతుంది అని ఏపి. ఎస్పీడీ. సి.ఎల్ ఆపరేషన్ టౌన్ డివిజన్ విద్యుత్ ఈ.ఈ. విన్నకటి చంద్ర శేఖర్ రావ్ శుక్రవారం నాడు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు 11 కె.వి.న్యూ బాలాజీ కాలని ఫీడర్ నందు 11 కె.వి . వైకుంఠపురం, శేషాద్రే నగర్, దుర్గా నగర్, ఏమ్. ఆర్.పల్లి, టి.టి.డి. ప్లాట్స్, ఎస్.కె.డి. నగర్, ఈస్ట్ సెక్షన్ నందు గల 33 కే.వి. భవానీ నగర్, 33 కే.వి టి.టి. డి. ఏడి.బిల్డింగ్, మధుర నగర్, కొర్లగుంట, అశోక్ నగర్, తాతయ్య గుంట, తుడ రోడ్డు, రెడ్డి కాలని, టి.కె.స్ట్రీట్, కె.కె. లేఔట్, రైల్వే కాలని, సుందరయ్య నగర్, భవానీ నగర్, కాంతి నగర్, జీవకోన, శివజ్యోతి నగర్, ఉపాధ్యనగర్, శ్రీనగర్ కాలని, ఎస్.ఎల్.వి నగర్, అయ్యప్ప కాలని, ఎర్రమిట్ట, సత్యనారాయణ పురం, సాయి నగర్, వెంకట రమణ లేఔట్, రాఘవేంద్ర నగర్, జర్నలిస్ట్ కాలని, భూపాల్ నగర్, కైలాష్ నగర్ తదితర పరిసర ప్రాంతాల వినియోగదారులందరు విద్యుత్ సరఫరాలోనీ ఆంతరాయన్ని గమనించి సహకరించవాలసినీదిగా కోరడమైనది అని ఆయన తెలిపారు.

# రోడ్డుపైకి వెలుగు సమాఖ్య డైరీ మురుగునీరు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు ఉన్న వెలుగు ఆఫీస్ కు సంబంధించిన డైరీ నుండి మురుగునీరు ఆర్టీసీ బస్టాండ్ రోడ్లపై ప్రవహిస్తున్నది ఆ నీరు వెలుగు డైరీ లో పాలు క్యాండ్లను శుభ్రపరిచి పైపుల ద్వారా రోడ్డు పైకి వదిలేస్తున్నారు. అక్కడి ఒక గుంత ఏర్పడి ఆ గుంతలో నీరు నిండడంతో ఆర్టీసీ బస్టాండ్ రోడ్లపై ఈ నీరుప్రవహిస్తున్నది అటుగా వెళ్లే ప్రయాణికులు దుర్గంధం తట్టుకోలేక ముక్కులు మూసుకుని తిరుగుతున్నారు ప్రయాణికులుఈ విషయంపై మాట్లాడుతూసంబంధిత అధికారులు స్పందించి మురుగు నీరు రోడ్లపై రాకుండా నిలుపుదల చేయాలని కోరుతున్నారు. వెలుగు ఏపీఎంను వివరణ కోరగా: గత పది సంవత్సరాల నుండి టెండర్ ద్వారా ఆర్టీసీ బిల్డింగులు అద్దెకు తీసుకొనిగతంలో 6000 రూపాయలు నెలసరి అద్దె చెల్లిస్తున్నామని ప్రస్తుతం మార్చి నెల జరిగిన టెండర్‌లో 8000 రూపాయలు కు అద్దెకు తీసుకొని చెల్లిస్తున్నామని ఈ మురుగునీరు రోడ్డుపై వెళ్లకుండా ఆర్టీసీ వారితో మాట్లాడి రెండు మూడు రోజుల్లోనే సమస్య పరిష్కరిస్తామన్నారు.





## జగన్ మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కులాలు, మతాలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలని తెలుగుదేశం తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం. సుబ్బ య్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీని ప్రజలు ఛీ కొట్టడంతో జగన్ తన ఉనికిని చాటుకోవడానికి కుల రాజకీయాలకు తెరదీ శారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి క్రిస్టియన్లను రెచ్చగొట్టేందుకు ప్రయ త్నించారు. తిరుమలలో గోవులు చనిపోయాయంటూ మరో కుట్రకు తెర లేపారు. వక్స్ బిల్లుపై పార్లమెంట్‌లో ద్వంద్వ వైఖరి అవలంబించి తిరిగి ముస్లింలను రెచ్చగొడుతోంది. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో వైసీపీ నాయకులు కుట్రలు చేయడం చూస్తే ఊరుకునేది లేదు అని సుబ్బయ్య హెచ్చరించారు.

## జీవన నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలం లోనిఎర్రగుడిపాడులో నేతాజీ బాలలు విద్యార్థి సంఘం విద్యార్థులకు యువతకు జీవన నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్ విశ్లేషణాత్మక నైపుణ్యాలు సృజనాత్మకత లక్ష్యాలు సంఘర్షణ పరిష్కారం నైపుణ్యాలు లక్ష్యం ఏర్పాటు సమస్యలు ఏర్పడినప్పుడు పరిష్కరించుకునే విధానాలుపై ప్రగతి సంస్థ అవగాహన కల్పించారు. విద్యార్థులకు గ్రామీణ యువతకు ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నారాయణ శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకుని భవిష్యత్తుపై తమ లక్ష్యాలను వ్యక్తపరిచారు. బోర్డుపై చిత్రాలు ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసు కున్నారు. ఈ కార్యక్రమంలో బాల సంఘాలు విద్యార్థులు గ్రామీణ యువత ప్రగతి సంస్థ శ్రీకాళహస్తి సమన్వయకర్త చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## షెకీనా చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి కె బి లేఔట్ లోని షెకీనా చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ప్రార్దన సీనియర్ పాస్టర్. అరుల్ అరసు, పాస్టర్. జోయల్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే ప్రార్దనలు ఘనముగా నిర్వహించారు. మానవాళి పాప విమోచన కొరకు కల్వరి సిలువలో ప్రాణ త్యాగం చేసిన యేసుక్రీస్తును స్మరించుకుంటు, క్రీస్తు సిలువలో పలికిన అమూల్యమైన ఏడు మాటలను ఏడుగురు వ్యక్తులు ప్రసంగించారు. క్రీస్తు చూపిన ప్రేమ, క్షమాపణ, కనికరము, దయా, జాలి మహోనతమైనదని, మనుషులందరిలో క్రీస్తు చూపిన ప్రేమ మార్గములో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిస్టోఫర్ సామ్యూల్, జెర్మియా, మోషే, సుసన్, హిప్సిబా, జెస్సీ, దెబోరా పాల్గొని సిలువలో పలికిన ఏడు మాటలు గూర్చి బోధించిరి. పెద్ద ఎత్తున క్రైస్తవలు పాల్గొన్నారు.

## సామంచి శుభలక్ష్మమ్మకు నివాళులు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మాతృమూర్తి శుభలక్ష్మమ్మ కు నాయుడుపేట పట్ట ణానికి చెందిన బిజెపి నేతలు ఘన నివాళులర్పించారు. సామంచి శుభ లక్ష్మమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న బిజెపి ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి బొల్లకాయల విజయభాస్కర్, బిజెపి తిరుపతి జిల్లా మాజీ కార్యదర్శి ఆశా చెంచు కృష్ణయ్య, బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు కొప్పోలు సుబ్రహ్మణ్యం లు శుక్రవారం తిరుపతి లోని సామంచి శ్రీనివాసులు నివాసానికి చేరుకొని శుభలక్ష్మమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సామాజి శ్రీనివాసులు కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## ట్రాఫిక్ సమస్యపై అవగాహన



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వ్యాపారస్తులతో ట్రాఫిక్ సమస్యపై అవగాహన సదస్సును నగిరి డిఎస్పి సయద్ మహ్మద్ అజీజ్ వారు, కార్వేటినగరం సీఐ హనుమంతప్ప, కార్వేటినగరం ఎస్సై రాజకుమార్ కార్వేటినగరం టౌన్ నందు, వ్యాపార సముదాయముల ముందు ఆక్రమణలను తొలగించాలని, వారి వారి సముదాయం నందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒకటి రోడ్ కనబడే విధంగా ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని, ఆక్రమణలను ఒక వారం లోపల తొలగించాలని లేని యెడల చట్టపరమైన చర్యలు తిసుకోబడునని వ్యాపారస్తులతో తెలిపారు. సిబ్బంది వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ విప్‌చే స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్



శనివారం ఉదయం 9 గంటలకు కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు స్వచ్ఛాంధ్రా కార్యక్రమంలో పాల్గొంటారు. జరుగుతుందని ఎంపీడీవో చంద్రమౌళి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెంగల్రావ్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు అందరూ హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

# అబాకస్ విద్యతో గణిత సమస్యలకు చెక్

### - ప్రముఖులు డాక్టర్ విశ్వనాథ రెడ్డి

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** వేసవికాలంలో కాలమును సద్వినియోగం చేసుకొని గణిత సమస్యలకు చెక్ పెట్టే విధంగా తయా రుకండి అని విద్యార్థులకు పిలుపునిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే గణితంపై పట్టు ఉండాలని, నేడు రేపు జరగబోయే సైనిక్, నవోదయ వంటి కాంపిటీషన్ పరీక్షలకు అబాకస్ విద్య ఎంతో దోహదపడుతుందని ముఖ్య అతిథిగా వచ్చిన రాయలసీమ రీజినల్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్, (అపుస్మా) డాక్టర్ ఎన్ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. స్థానిక బైరాగి పట్టెడ ఆర్చ్ సమీపంలోనే ఆర్కే అబాకస్ ఎడ్యుకేషన్ నందు గురువారం వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్కే బ్యాకస్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మానవదేహానికి ఆహారం ఎంత అవసరమో, అదేవిధంగా మన మేధోశక్తికి అబాకస్ విద్య అంతే దోహదపడుతుందని తెలిపారు. అపుస్మా స్టేట్ జాయింట్ సెక్రెటరీ బిజీ రఘు నారాయణరావు మాట్లాడుతూ మన పూర్వీకుల నుంచి వేద గణితం అబాకస్ వంటి విద్య ఆనవాయితీగా ఎంతో చాకచక్యంగా క్షణకాలంలో ఎంత పెద్ద సమస్య నైనా అవలీలగా పరిష్కరించగలరని తెలిపారు. అపుస్మా జిల్లా అధ్యక్షుడు ఓబుల వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుంచే విద్యాబుద్ధులు చక్కగా నేర్చుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలని, అదేవిధంగా వేసవి కాలములో సమయం వృధా చేయకుండా నైపుణ్యం పొందుటకు వేసవి శిక్షణ తరగతులకు వెళ్లి మంచి నైపుణ్యాన్ని పొందాలని తెలిపారు. అపుస్మా జిల్లా సెక్రెటరీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తు దృష్ట్యా శారీరక వ్యాయామంతో పాటు మానసిక వ్యాయామం ఎంతో అవసరం అనేది అబాకస్ వేదిక్ మ్యాథ్స్ విద్య ద్వారా వస్తుందని తెలిపారు. అపుస్మా తిరుపతి సిటీ ప్రెసిడెంట్ పిల్లల యొక్క జ్ఞాపకశక్తి విచక్షణా జ్ఞానం, ఆలోచన శక్తి వృద్ధి చెందాలంటే వేదిక్ మ్యాథ్స్, అబాకస్ వంటి శిక్షణా తరగతులు చాలా అవసరం అని తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరాలు ఎం ఆర్ పల్లి-9989500074, కేటీ రోడ్-7386502450, బైరాగి పట్టెడ -9000976246 ఆర్చి నందు నిర్వహించడం జరుగుతుందని, సమయము ఉదయం 7 గంటలు మొదలుకొని 12 గంటలకు ముగుస్తుందని, అలాగే సాయంకాలం 4 గంటలు మొదలై 9 గంటలకు ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. కె అబాకస్ డైరెక్టర్ ఆర్కే విమలా రెడ్డి, డాక్టర్ శ్రీరాం బాబు, అన్నమయ్య బీసీ జనరల్ సెక్రెటరీ అనగానే రెడ్డప్ప, అపుస్మా నాయకులు వెంకటేష్ బాబు ( కుమార్ హై స్కూల్ ), ఆర్కే అబాకస్ కోఆర్డినేటర్ సి మల్లారెడ్డి తదితరులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ సాగు వైపు మొగ్గు చూపాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాయలచెరువు గ్రామంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై



అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వాడకానికి స్వస్తి పలికి కషాయాలతో పూర్వ పద్ధతులు పంటలను సాగు చేయడం ద్వారా భూమి ఆరోగ్యంగా ఉంటుందని తద్వారా పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారా ప్రజలు కూడా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందటానికి వీలుంటుందని చెప్పారు. ఇండ్ల వద్ద పెరటి తోటలు సాగు చేసి ఇంటి వాడకానికి కూడా ఆకుకూరలు కూరగాయలను పండించుకోవచ్చని పేర్కొన్నారు. మన పెద్దలు ఆకులు అలములుతో సాగు చేసి వాటి ద్వారా పండించిన పంటలను ఆహారంగా తీసుకునేటప్పుడు 100 సంవత్సరాలు పైన జీవించేవారని గుర్తు చేశారు. అనంతరం ఎంటీ రంగయ్య ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై అవగాహన కల్పిస్తూ ప్రకృతి వ్యవసాయ సాగు విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ప్రతినిధులు లాలమ్మ, సుబ్రమణ్యం రెడ్డి, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాలను అరికడదాం



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** ప్రస్తుత వేసవిలో జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాలు నివారించాలని నాయుడుపేట అగ్నిమాపక కేంద్రం ఇం చార్జ్ అధికారి డివి రమణయ్య అన్నారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలనిఅగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ఓజిలి మండల కేంద్రంలో ఉన్న సిఎన్‌జి గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్యాస్ సిలిండర్లు లీకై అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డెమో ద్వారా చేసి వివరించారు. ప్రతి ఒక్కరూ అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం లీడింగ్ ఫైర్ మాన్ అమరావతి చంద్రబాబు,ఫైర్ మెన్ లు ఏ.సందీప్, ఎం.నాగరాజు, కే పోలయ్య, హెచ్ బాలాజీ,సుబ్రహ్మణ్యం, రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఓం శక్తి ఆలయంలో గంజి ప్రసాద వినియోగం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీ నగరి పట్టణం వెలసియున్న మరువత్తూర్ ఆదిపరాశక్తి ఆయన వద్ద గంజి మరియు మజ్జిగ ప్రసాదం వినియోగం చేయడమైనది. తిరుమలకు వెళ్ళు బాటసారులకు, స్థానిక సంస్థలలోపనిచేయు పనివారికి కాస్తంత



ఉపశమంగా ప్రతినిత్యం గంజి ప్రసాదం వినియోగం జరుగు తోంది ఎండాకాలము వెళ్లేంత వరకు గంజి మరియు మజ్జిగ పంపిణీ చేయబడుతుంది ఆలయ కమిటీ సభ్యులు తెలియజేసారు.

## ఎన్డీఏ వాక్స్ చట్టం రద్దు చేయాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత దేశంలో ముస్లింలకు అన్యాయం చేసే వాక్స్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి అని జేఏసీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలో పెద్ద మసీదు వద్ద నిరసన తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు. ముస్లిం నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మాజీవాక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ సిరాజ్ భాష నియోజకవర్గం మైనార్టీ సెల్ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫరీద్ ఖాన్ పట్టణ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషాగోరా యాంటీ కరప్షన్ డిస్టిక్ ప్రెసిడెంట్ లాలు. అస్లాం. అబ్దుల్ కలాం. అన్ను. షేక్ ఫజల్. మీర్జాన్ సాహెబ్ మక్కా మసీద్ ముత్తవల్లి. ఇలియా హు సేన్. శ్రీకాళహస్తి ప్రభుత్వ ఖాజీ మసీదు మౌలానాలు. రేహాన్.ఉస్మాన్ గని. జేసుద్దీన్. ముస్లిం నాయకులు సిపిఎం జిల్లా నాయకులు బాలసుబ్రమణ్యం ఎన్ఎం షరీఫ్ జేవిసి సీనియర్ సిపిఎం నాయకుడు గంధం మణి. సిపిఎం పార్టీ కార్యదర్శి పి గురవయ్య. సిపిఎం నాయకులు రాజా తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే వేడుకలు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుం టలో బెరాకా ప్రార్థనా మందిరంలో జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తలపా దామోదరం రెడ్డి. శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు మానవాళి కోసం ఆయన చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే అత్యంత పవిత్రమైన దినం గుడ్ ఫ్రైడే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, గుణశేఖర్, ఆసిఫ్, నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరత్నం, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ-వేస్ట్‌ను ట్రిపుల్ ఆర్ సెంటర్‌లో అందించండి : కమిషనర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో ప్రతి ఇంటి వద్ద, దుకాణాల వద్ద ఉత్పత్తి అయిన ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వస్తువులు) ను రాయల్ నగర్ నందు ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ సెంటర్ నందు ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా ప్రతి మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిషనర్ తెలిపారు. ఈ నెల ఈ-వెస్ట్ నిర్వహణ, సేకరణపై ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నామన్నారు. ఈ-వేస్ట్ సేకరణ నగరంలోని న్యూ బాలాజి కాలని అన్నా క్యాంటీన్ సమీపంలో ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఆర్ సెంటర్ వద్ద వద్ద ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకు సేకరి స్తామని తెలిపారు. ఎలక్ట్రికల్ వస్తువులు అయిన కంప్యూటర్లు, బ్యాటరీలు, సెల్లులు, ఎలక్ట్రికల్ ఫోన్ తదితర వస్తువులు అన్ని ఆర్ఆర్ఆర్ సెంటర్ వద్ద ఇవ్వవచ్చన్నారు. నగరంలో ఉత్పత్తి అవుతున్న ఈ-వేస్ట్ సేకరణ, నిర్వహణపై అవగాహన కల్పిస్తూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8 గంటలకు పాత మునిసిపల్ కార్యాలయం నుండి శ్రీదేవి కాంప్లెక్స్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించనున్నామన్నారు. ఈ - వేస్ట్ అంటే ఏంటి, ఏఏ వస్తువులు ఉంటాయి, వాటి సేకరణ, నిర్వహణపై శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద అవగాహన కల్పిస్తామని అన్నారు. నగరంలో సేకరించిన ఈ వ్యర్థాలను బెంగళూరు పంపి వందశాతం నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ లో ప్రజలు, విద్యార్థులు, దుకాణ దారులు పాల్గొని విజయవంతం చేయాలనే కోరారు.

# శ్రీవారి సుప్రభాత సేవలో మంత్రి పయ్యావుల కేశవ్

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దర్శించుకున్నారు. ఉదయం సుప్రభాత సేవలో 16వ ఆర్థిక సంఘం సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకొని పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగ నాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.



# శ్రీవారి అభిషేకం సేవలో పలువురు ప్రముఖులు

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని



పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం అభిషేకం సేవలో 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగరియా, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు, టీమ్ ఇండియా మాజీ డాషింగ్ ప్లేయర్ వివిఎస్ లక్ష్మణ్ దంపతులు వేర్వేరుగా స్వామి వారిని దర్శించుకొని పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.





# బేకరీలలో కాలం చెల్లిన కూల్‌డ్రింక్‌లు

(మొదటిపేజీ తరువాయి)

లేదని బుకాయిస్తూ..వేరే మార్చి ఇచ్చారు.కాలం చెల్లించిన కూల్‌డ్రింక్ తాగితే ఆరోగ్య సమ స్యలతోపాటు ప్రాణంమీదికి వస్తుందని డాక్టర్లు చెప్తున్నారు. కూల్ డ్రింక్‌లు, ఇతర తినుబండారాలు కొను గోలు చేసేవారు తప్పని సరిగా తేదీలను చూసుకో వాలని చెప్తున్నారు.

**అడ్రస్ లేని ఆహార తనిఖీ అధికారులు...** కుప్పం పట్టణంలో శీతల పానీయాల తోపాటు పలు రకాల నిత్యావసరాల సరుకులు కూడా కాలం చెల్లినవి, కల్తీవి అమ్మకాలు సాగుతున్నాయని వినియోగదారులు, పట్టణ ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆహార తనిఖీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారని ప్రజలు అంటున్నారు. కల్తీ విక్రయాలపై కన్నెత్తి కూడా చూడడం లేదని విమర్శిస్తున్నారు. దీంతో వ్యాపారులు కాలం చెల్లిన, కల్తీ సరుకులను, కూల్ డ్రింక్స్‌ను యథేచ్ఛగా విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా, బెకరిల పైన, దుకాణాలపై అధికారులు తనిఖీలు చేపట్టి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.




# పుంగనూరులో ట్రాఫిక్ కష్టాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉంచడం లాంటి సమస్యలు కూడా నిరంతరం ఉత్పన్నం అవుతున్న కారణంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ఈ సమస్య ప్రధానంగా ప్రైవేట్ బస్టాండ్ కూడలిలో ఫుట్‌పాత్‌పై తమలపాకుల అంగళ్ల, గోకుల్ సర్కిల్లో బట్టల దుకాణాలు, ఎంపీడీవో కార్యాలయం ముందు, అంబేద్కర్ సర్కిల్ పరిధిలో టీ దుకాణాలు, తాజ్ మహల్ రోడ్డు ద్విచక్ర వాహనాలు రిపేర్ షాప్‌లు, మదనపల్లి రోడ్‌లో ఫుట్ పాత్ వ్యాపారాలు అత్యధికంగా జరుగు తున్నాయి. ప్రజలు నడిచి వెళ్లేందుకు వీలు లేకుండా ఫుట్ పాత్‌లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని వాటిని తొలగిస్తే తప్ప పాదచారులకు ఉపశమనం కలగదని పట్టణ ప్రజలు మేజర్ న్యూస్‌కు తెలిపారు. మున్సిపల్, పోలీస్ అధికారులు ట్రాఫిక్ సమస్యపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.





# పుత్తూరులోని మహిళలు జరభద్రం

**పట్టపగలే మహిళ మేడలో చైన్ స్నాచర్స్ వీరంగం**

**పట్టణంలో లోపించిన పోలీసు గస్తీ**

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు పట్టణంలో చాలాచోట్ల పట్టపగలె వీధిలో వుండే మహిళలు, నడిచి వెళ్తున్న మహిళలపై చైన్‌స్నాచర్స్ వీరంగం సృష్టిస్తున్నారు. మహిళలు చాకచక్యంతో నగల పట్టు పడకుండా కేకలు వేస్తూఉండడంతో దుండగులు పారిపోతున్నారు. అయితే పోలీస్ స్టేషన్ వరకు రాని సంఘటనలు అనేకంఉన్నాయి. అందులో ద్రౌపది దేవి ఆలయం వద్ద బుధవారం మిట్ట మధ్యాహ్నం వెళుతున్న మహిళపై దుండగులు చైన్ లాగే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన ఆ మహిళ మెడలో చైన్ గట్టిగా పట్టుకుని కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న వ్యాపారస్తులు పాదచారులు పరిగెత్తుకుంటూ రావడంతో దుండగులు పారిపోయారు. ఈ సంఘటన మరవక ముందే గురువారం మహిళ నగలు కొనుగోలు కోసం డబ్బు తక్కువ పడడంతో పుత్తూరు పట్టణంలోని కాపీ వీధి బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ నుంచి తిరిగి వెళుతుండగా మరో మహిళపై దుండగులు దాడి చేశారు. ఆ మహిళ అప్రమత్తమై దుండగులతో పెనుగులాడుతూ కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు రావడంతో దుండగులు పారిపోయారు. ఈ పెనుగులాటలో చిన్న గాయాలైన మహిళను ప్రథమ చికిత్స కోసంస్థానికులు ఆసుపత్రికి తరలించారు. పుత్తూరులో గతవారం రోజులు క్రితం గేట్ పుత్తూరులో ఓ మహిళ మీద దుండగులు చైన్ లాగేందుకు విపల ప్రయత్నం చేశారు. ఇలాంటి చైన్ దొంగతనాలు పట్టణంలో తరచూ జరుగుతున్నా ఈ సంఘటనల్లో సుమారు 30 సంవత్సరాలు లోపు యువకులు పాల్గొంటున్నారని మహిళలు తెలిపారు. ముఖానికి ఎలాంటి మాస్క్ లేకుండా బరితెగించి దోపిడీలకు ప్రయత్నం చేస్తూ వున్నారని పలువురు మహిళలు తెలిపారు. ఇలాగే వరుస సంఘటనలు జరుగుతున్న పోలీసులు చైన్ స్నాచర్స్‌ను పట్టుకోవడంలో ముందుకు వెళ్లలేక పోతున్నారు. ఇకనైనా పోలీసులు బాధితుల సమాచారం మేరకు దుండగులను పట్టుకునే ప్రయత్నం చేస్తారని పట్టణ ప్రజలు భావిస్తున్నారు. అంతే కాకుండా పోలీస్ గస్తీ పెంచాలని కోరుతున్నారు. మరి పోలీసులు ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
| --- | --- |
| ( బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |